MINISTRY OF ADMINISTRATIVE DEVELOPMENT, LABOUR & SOCIAL AFFAIRS
State of Qatar

# మీ హక్కులేంటో తెలుసుకోండి..

**ఖతార్‌లో** పనిచేసే డొమెస్టిక్ వర్కర్ల హక్కుల గురించి తెలిపే చిన్న పుస్తకం

ఖతార్‌లోని వలస చట్టాలు, డొమెస్టిక్ వర్కర్స్ (గృహ కార్మికుల) కోసం ఏర్పాటు చేసిన చట్టాల్లోని కొన్ని ముఖ్యమైన హక్కులను తెలియజేస్తుంది ఈ పుస్తకం.

**ఈ పుస్తకంలో చెప్పినవేకాకుండా అదనంగా మరిన్ని హక్కులూ ఉన్నాయి.**

తమ హక్కుల గురించి ఏమైనా సందేహాలున్నా, అదనపు సమాచారం కావాలనుకున్నా డొమెస్టిక్ వర్కర్లు తమ ఉద్యోగానికి సంబంధించిన పత్రాలన్నిటినీ తీసుకొని 'లేబర్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ది మినిస్ట్రీ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డెవలప్‌మెంట్, లేబర్ అండ్ సోషల్ అఫైర్స్' కార్యాలయానికి వెళ్లి సందేహ నివృత్తి చేసుకోవచ్చు.

# THE ISSUES



మీ హక్కులేంటో తెలుసుకోండి

# మీ జీవన స్థితిగతుల గురించి తెలుసుకోండి

# బస లేదా వసతి ఏర్పాటును సూచించే చట్టం



### THE LAW

2017 'లా' నంబర్ 15, సెక్షన్ 7 ప్రకారం

+ డొమెస్టిక్ వర్కర్‌కు అనువైన, సౌకర్యవంతమైన బసను లేదా గృహ వసతిని ఏర్పాటు చేసే బాధ్యత యజమానిదే.

మీ హక్కులు

+ మంచం, సామాన్లు పెట్టుకునే సొరుగు పట్టేంత విశాలమైన, శుభ్రమైన, భద్రమైన ఇంటిని బసగా పొందే హక్కు మీకు ఉంది. ఈ సౌకర్యాన్ని యజమాని దగ్గర డిమాండ్ చేసి మరీ పొందవచ్చు.
+ ఒకవేళ మీరు ఇంకో వ్యక్తితో కలసి గదిని షేర్ చేసుకుంటున్నట్టయితే ఆ గదిలో మీకోసం మంచం, మీ వస్తువుల కోసం సొరుగునూ మీ యజమానే ఏర్పాటు చేయాలి. అంతేకాదు మీకెలాంటి అసౌకర్యం కలగకుండా మీ భద్రతా బాధ్యతనూ అతనే తీసుకోవాలి. వీటి గురించి అడిగే హక్కు మీకుంది.

# మీ ఆరోగ్యానికి సంబంధించిన చట్టం



### THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 7 ప్రకారం

+ విధి నిర్వహణలో అంటే యజమాని అప్పజెప్పిన పనులు చేస్తున్నప్పుడు లేదా ఆ పనులు చేయడం వలన డొమెస్టిక్ వర్కర్ అనారోగ్యానికి గురైతే అతనికి / ఆమెకు అవసరమైన వైద్య చికిత్స, మందులు, వైద్యపరికరాలు ( వీల్ చైర్, వాకర్ ..) వంటివాటిని అందించే బాధ్యత యజమానిదే. ఇందుకోసం డొమెస్టిక్ వర్కర్ మీద ఎలాంటి ఆర్థిక భారాన్ని మోపే వీలులేదు. అంటే అతని లేదా ఆమె జీతంలోంచి తాను పెట్టిన ఖర్చును కోసుకునే వెసులుబాటు లేదు, ఉండదు.

మీ హక్కులు

+ మంచం, సామాన్లు పెట్టుకునే సొరుగు పట్టేంత విశాలమైన, శుభ్రమైన, భద్రమైన ఇంటిని బసగా పొందే హక్కు మీకు ఉంది. ఈ సౌకర్యాన్ని యజమాని దగ్గర డిమాండ్ చేసి మరీ పొందవచ్చు.

+ ఒకవేళ మీరు ఇంకో వ్యక్తితో కలసి గదిని షేర్ చేసుకుంటున్నట్టయితే ఆ గదిలో మీకోసం మంచం, మీ వస్తువుల కోసం సొరుగునూ మీ యజమానే ఏర్పాటు చేయాలి. అంతేకాదు మీకెలాంటి అసౌకర్యం కలగకుండా మీ భద్రతా బాధ్యతనూ అతనే తీసుకోవాలి. వీటి గురించి అడిగే హక్కు మీకుంది.

## మీ ఆహార భద్రతకు సంబంధించిన చట్టం



### THE LAW

2017 'లా' నంబర్ 15, సెక్షన్ 7 ప్రకారం

+ డొమెస్టిక వర్కర్‌కు కావల్సిన పౌష్టికాహారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత యజమానిదే.

మీ హక్కులు

+ మీకు కావల్సిన, మీ ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారాన్ని మీ యజమాని నుంచి పొందే హక్కు మీకుంది.

+ మూడు పూటలా మీ యజమాని నుంచి ఉచితంగా భోజనాన్ని పొందే హక్కు మీకు ఉంది.

మీ హక్కులేంటో తెలుసుకోండి

# పని చేస్తున్న ప్రాంతం, పని స్వభావం

# నువ్వు పనిచేసే ప్రాంతానికి సంబంధించిన చట్టం



## THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 9 ప్రకారం

+ ఉద్యోగి అనుమతి లేకుండా అతడిని లేదా ఆమెను ఖతార్ బయట ఉద్యోగానికి పంపే హక్కు యజమానికి లేదు. ఉండదు.

మీ హక్కులు

+ ఖతార్ అవతల పనిచేయాల్సిందని ఒకవేళ మీ యజమాని మిమ్మల్ని ఆదేశిస్తే దాన్ని తిరస్కరించే హక్కు మీకు ఉంది.
+ మీకు ఇష్టం లేకుండా, మీ అనుమతి లేకుండా మిమ్మల్ని బలవంతంగా ఖతార్ బయట ఉద్యోగానికి పంపే హక్కు మీ యజమానికి లేదు.

# మీ పనివేళలను సూచించే చట్టం



## THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 12 ప్రకారం

+ గరిష్టంగా పనివేళలు పదిగంటలు దాటడానికి వీల్లేదు. అవి కూడా ప్రార్థన, భోజన, విశ్రాంతి సమయాలను కలుపుకొనే ఉండాలి.

మీ హక్కులు

+ మీ పనివేళలు పది గంటలు దాటడానికి వీల్లేదు.
+ డొమెస్టిక్ వర్కర్ల ప్రామాణిక ఒప్పందం ప్రకారం పని రోజుకు ఎనిమిది గంటలు మించకూడదు. వీలైతే ఇంకో రెండు గంటలు అదనంగా చేయొచ్చు. అదీ ఓవర్ టైమ్‌గా. ఒకవేళ ఈ ఓవర్ టైమ్ చేయడానికి మీరు ఒప్పుకుంటే మీ పని రోజుకు పదిగంటలు మించకూడదు. పదిగంటల్లో అదనంగా మీరు చేసిన రెండు గంటల పనికి మీ యజమాని మీకు డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. రోజువారి సాధారణ వేతనంతో పాటు 25 శాతానికి తగ్గకుండా అదనపు డబ్బును మీకివ్వాలి. అంటే పదిగంటల సాధారణ వేతనానికి 2.5 ఖఅఖకలపాలి. ఒక గంట ఓవర్ టైమ్‌కు 12.5 ఖఅఖఅవుతుందన్నమాట. రోజులో పదిగంటలకు మించి పని చేస్పే అధికారం, హక్కు యజమానికి లేవు.

# మీ సెలవులను సూచించు చట్టం



**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 14 ప్రకారం

+ ప్రతి డొమెస్టిక్ వర్కర్ తన సర్వీసులో ఏడాదికి మూడు వారాలు వేతన చెల్లింపు సెలవుదినాలను కలిగి ఉంటాడు. యజమానితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఈ మూడు వారాలను తనకు అనువైనట్టుగా.. తన సౌకర్యాన్ని బట్టి  విభజించుకోవచ్చు.

మీ హక్కులు

+ మీ సర్వీసులో ప్రతి ఏడాది చివర్లో  మూడు వారాల సెలవు దినాలను పొందే హక్కు ఉంది మీకు.
+ ఒకవేళ ఏ ఏడాదైనా మీకున్న సెలవులను మీరు పూర్తిగా వినియోగించుకోని పక్షంలో  మిగిలిన సెలవులను తర్వాత ఏడాదిలో ఉపయోగించుకునే హక్కు మీకు ఉంటుంది.

# మీ భద్రతను సూచించే చట్టం




**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 7 ప్రకారం

+ సిక్ లీవ్‌లో ఉన్న డొమెస్టిక్ వర్కర్‌తో పనిచేయించుకునే వీల్లేదు. అంటే సిక్ లీవ్‌లో ఉన్న డొమెస్టిక్ వర్కర్ పని చేయకూడదు.

మీ హక్కులు

+ ఒంట్లో నలతగా ఉన్నప్పుడు లేదా జబ్బుపడ్డప్పుడు విశ్రాంతి తీసుకునే హక్కు మీకు ఉంది. మీ ఆరోగ్యం బాగాలేనప్పుడు పనిపట్ల మిమ్మల్ని ఒత్తిడి చేసే అధికారం మీ యజమానికి లేదు.
+ ఏడాదిలో తొలి త్రైమాసికం (మొదటి మూడు నెలలు) తర్వాత రెండు వారాల వేతన చెల్లింపు సిక్ లీవ్‌ను పొందే హక్కు మీకు ఉంది. డాక్టర్ ఇచ్చే మెడికల్ సర్టిఫికెట్‌ను పొందుపరిచి ఈ సిక్ లీవ్‌ను మీరు తీసుకోవచ్చు.

# మీ విశ్రాంతి, విరామ సమయాలను సూచించు చట్టం



**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 7 ప్రకారం

+ డొమెస్టిక్ వర్కర్ విరామం తీసుకుంటున్నప్పుడు, విశ్రాంతిలో ఉన్నప్పుడు అతనికి లేదా ఆమెకు పనిచెప్పే వీలు లేదు.

మీ హక్కులు ( మీ విశ్రాంతి, విరామ సమయాలకు సంబంధించి)

+ రోజూ మీ పనివేళల్లో పూజ చేసుకోవడానికి, భోజనం చేయడానికి, బడలిక తీర్చుకోవడానికి పని నుంచి విరామం పొందే హక్కు మీకు ఉంటుంది.

# వారాంతపు సెలవును సూచించే చట్టం




**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 13 ప్రకారం

+ ప్రతి డొమెస్టిక్ వర్కర్‌కి 24 గంటల వారంతపు సెలవు దినం ఉండాలి.. అదీ ఆరోజు వేతనం చెల్లింపుతో.
+ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌లో ఇటు యజమాని, అటు ఉద్యోగి పరస్పర అంగీకారం ప్రకారం ఏ రోజునైతే వారంతపు సెలవు దినంగా రాసుకున్నారో ఆ రోజునే సెలవుగా నిర్ధారించుకొని ఉద్యోగిగి 24 గంటల విశ్రాంతినివ్వాలి.

2017 'లా' నంబరు 15, సెక్షన్ 7 ప్రకారం

+ యజమాని, ఉద్యోగి పరస్పర అంగీకారంతో అవసరమైతే వారంతపు సెలవు నాడు కూడా పనిచేయాలనే ముందస్తు ఒప్పందం కనుక లేకపోతే అసలు వారంతపు సెలవు నాడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యోగి పనిచేయాల్సిన అవసరం లేదు.

+ వారంతంలో పూర్తిగా ఒకరోజు సెలవు తీసుకునే హక్కు మీకు ఉంది.
+ వారంలో ఒక రోజు వేతన చెల్లింపు సెలవు దినం కచ్చితంగా ఉండాలని ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్‌కు ముందే ఖరారు చేసుకోవాలి. ఆ విషయాన్ని ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్‌లో విధిగా పొందుపర్చుకోవాలి.
+ విడతలు విడతలుగా కాకుండా పూర్తిగా 24 గంటల విశ్రాంతి సమయాన్ని వేతన చెల్లింపు సెలవుగా తీసుకునే హక్కుంది మీకు.
+ ఓవర్‌టైమ్ చేసేట్టుగా మీ యజమానితో మీకు ముందస్తు ఒప్పందం కనుక లేకపోతే వారంతపు సెలవు రోజున మీరు పని చేయాల్సిన అవసరం లేదు. ఒకవేళ అత్యవసరమయ్యిండి మీ యజమాని మీ వారాంతపు సెలవు రోజున కూడా పనిచేయమని కోరితే మీరు చేస్తే ఆ తర్వాత రోజును మీరు సెలవుగా తీసుకోవచ్చు. అంతేకాదు మీ అసలు వారంతపు సెలవు నాడు పనిచేసినందుకు మీ సాధారణ రోజువారీ వేతనంతో పాటు 15 % శాతానికి తగ్గకుండా అదనపు డబ్బునూ పొందే హక్కు మీకు ఉంటుంది. ఈ మేరకు మీ యజమాని దగ్గర మీరు డిమాండ్ చేయొచ్చు.

  మీ వారంతపు సెలవు రోజున మీరు బయటకు వెళ్లదలుచుకుంటే మీ యజమానికి చెప్పి వెళ్లాలనే విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

మీ హక్కులేంటో తెలుసుకోండి

# మీ ఆర్థిక హక్కులు

# జీతభత్యాలకు సంబంధించిన చట్టం




**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 8 ప్రకారం

+ డొమెస్టిక్ వర్కర్‌తో కుదుర్చుకున్న ఒప్పందం లేదా డొమెస్టిక్ వర్కర్ సమ్మతించిన జీతాన్ని నెలాఖరు కల్లా ఖతార్ కరెన్సీ అయిన ఖతార్ రియాల్స్‌లో అతనికి లేదా ఆమెకు ఆ ఇంటి యజమాని చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ నెలాఖరు వరకు కుదరకపోతే తర్వాత నెల మూడో తేదీకల్లా తప్పక చెల్లించాల్సి ఉంటుంది.

మీ హక్కులు

+ మీ యజమాని మీకు ఎంత జీతం ఇస్తానని ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్‌లో పొందుపరచాడో అంత జీతాన్ని నెలాఖరుకల్లా పొందే హక్కు మీకు ఉంది. ఖతార్ వేతన చట్టం ప్రకారం డొమెస్టిక్ వర్కర్‌కు కనీస జీతం 1,000 ఖతార్ రియాల్స్. ఒకవేళ మీ స్వదేశానికి, ఖతార్‌కు మధ్య కనీస వేతనానికి సంబంధించి ఏదైనా ఒప్పందం ఉంటే అది కచ్చితంగా మీ ఎంప్లాయ్‌మెంట్ కంట్రాక్ట్‌లో పొందుపర్చుకోవాలి.
+ నెలాఖరుకల్లా మీకు రావల్సిన జీతాన్ని పొందే హక్కు మీకు ఉంది. లేదా అగ్రీమెంట్‌లో రాసుకున్న తేదీ వరకైనా మీ నెల జీతం మీ చేతులో ఉండాల్సిందే. ఖతార్ వేతన చట్టం కల్పించిన హక్కు అది.
+ మీ నెల జీతాన్ని మీకు మీ బ్యాంక్ అకౌంట్‌లో భర్తీ చేసేట్టుగానైనా పొందవచ్చు. లేదంటే నగదు రూపంలో మీ చేతికే అందేలాగైనా తీసుకోవచ్చు. ఒకవేళ నగదు రూపంలో జీతాన్ని తీసుకుంటున్నట్లయితే జీతం చెల్లించినట్లుగా, మీరు అందుకున్నట్లుగా మీ యజమాని, మీరు సంతకాలు చేసిన రశీదునూ మీకు అందిస్తారు.

# నియామక ప్రక్రియ రుసుములు దానికి సంబంధించిన ఖర్చులను సూచించు చట్టం



## THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 8 ప్రకారం

+ ఖతార్‌లో మీ ఉద్యోగ నియామకం కోసం చెల్లించిన రుసుములు, అయిన ఖర్చులను మీ జీతం నుంచి తీసుకోవడానికి మీ యజమానికి ఎటువంటి అధికారం లేదు.

మీ హక్కులు ( ఉద్యోగ నియామక ప్రక్రియ రుసుముకు సంబంధించి)

+ ఖతార్‌లో మీ ఉద్యోగ నియామక రుసుములను, ఆ ప్రక్రియకు సంబంధించి అయిన ఖర్చులను మీ జీతం నుంచి కోసుకునే అధికారం, హక్కు ఇటు మీ యజమాని గానీ, అటు మీ నియామక ఏజెంట్ గానీ లేవు, ఉండవు. ఆ డబ్బును చెల్లించమని మిమ్మల్ని డిమాండ్ చేసేందుకూ వీలు లేదు. ఆఖరకు మీ వీసా, వైద్యపరీక్షలకు అయిన ఖర్చులు, మీ విమాన టికెట్‌కు చెల్లించిన డబ్బునూ మీ దగ్గర వసూలు చేసే అధికారం, హక్కు వాళ్లకు లేదు. ఆ మొత్తం వ్యవహారంలో వాళ్లు వెచ్చించిన డబ్బును మీరు చెల్లించాల్సిన అవసరం లేదు.

# మీ విమానయానానికి సంబంధించిన చట్టం



## THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 14 ప్రకారం

+ సెలవుల్లో భాగంగా డొమెస్టిక్ వర్కర్ ప్రతి రెండేళ్లకు ఒకసారి తన స్వస్థలానికి అంటే తన సొంతదేశానికి వెళ్లే హక్కు ఉంది. అందుకు కావల్సిన విమాన టికెట్‌ను కొనివ్వాల్సిన బాధ్యత యజమానిదే.

+ ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్ పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వెళ్తున్నప్పుడు లేదా చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్ పూర్తి కాకుండానే స్వదేశానికి వెళ్లాల్సి వచ్చినా లేదా యజమాని ఎంప్లాయ్‌మెంట్ కంట్రాక్ట్‌ను ఉల్లంఘించినా.. ఈ మూడు పరిస్థితుల్లో ఏ కారణం చేతైనా సరే డొమెస్టిక్ వర్కర్ స్వదేశానికి వెళ్లాల్సి వస్తే ఆ ప్రయాణానికి సంబంధించిన విమాన టికెట్‌నూ కొనిపెట్టాల్సిన బాధ్యత యజమానిదే.

మీ హక్కులు

---

+ రెండేళ్ల మీ సర్వీస్ పూర్తయిన తర్వాత మీ స్వదేశానికి వెళ్లేందుకు మీ యజమాని దగ్గర్నుంచి విమానయాన టికెట్ తీసుకునే సంపూర్ణ హక్కు మీకుంటుంది. దానికయ్యే మొత్తం ఖర్చు మీ యజమానే చెల్లించాలి.

+ డొమెస్టిక్ వర్కర్స్ ప్రామాణిక ఒప్పందం ప్రకారం  ఒకవేళ మీరు ఎంప్లాయ్‌మెంట్ కంట్రాక్ట్ పూర్తికాకుండా ఆ ఒప్పందాన్ని బ్రేక్ చేసుకొని మధ్యలోనే స్వదేశానికి  (చట్టాన్ని లేదా యజమానితో కుదుర్చుకున్న కాంట్రాక్ట్‌ను ఉల్లంఘించకుండా) వెళ్లాలనుకుంటే మీ  నోటీసు కాలాన్ని గౌరవిస్తూ మీకు విమాన  టికెట్ కొనివ్వాల్సిన బాధ్యత మీ యజమానిదే. కాంట్రాక్ట్ కాల వ్యవధితో సంబంధం లేకుండా మీరెన్ని రోజులు పనిచేశారో అన్ని రోజుల లెక్క ప్రకారం అంటే అంత శాతం మీ విమాన టికెట్ ధరలో చెల్లించాలన్నమాట.

  ఉదాహరణకు : మీ కాంట్రాక్ట్ వ్యవధి రెండేళ్లు (24 నెలలు) అనుకుందాం. కానీ మీరు పద్దెనిమిది నెలలకే అంటే ఏడాదిన్నరకే ఆ ఒప్పందాన్ని కాదనుకొని మీ దేశానికి వెళ్లిపోవాలనుకున్నారు. అప్పటికి విమాన టికెట్ ధ 1, 500 ఖఅఖఉందనుకుందాం. పద్దెమినిమిదినెలల మీ పనికి లెక్కకట్టి మీ యజమానికి మీ టికెట్‌కు కనీసం ఎంత డబ్బు ఇవ్వాలంటే..

  - ముందు రెండేళ్లకు లెక్క కడదాం.. 1,500 / 24= 62.5
  - మీరు పనిచేసిన పద్దెమినిది నెలలకు అయితే.. 62.5 ను 18తో గుణిస్తే 1,125 ఖఅఖఅన్నమాట.




# మీరు అందించిన సేవలకు పొందు ప్రయోజనాలను తెలిపే చట్టం

**THE LAW**

2017 'లా' 15, సెక్షన్ 15 ప్రకారం

+ 12 సెప్టెంబర్, 2017 డొమెస్టిక్ వర్కర్ చట్టం ప్రకారం కనీసం ఏడాది పాటు పనిచేసిన డొమెస్టిక్ వర్కర్‌కు సర్వీస్ బెనిఫిట్స్ అంటే అతను లేదా ఆమె చేసిన సేవలకు ప్రయోజనాలు అందించాల్సిన బాధ్యత యజమానిదే.
+ సర్వీస్ బెనిఫిట్స్ గురించి ముందుగానే ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్‌లో పొందుపర్చుకోవాలి. ఏడాదికి కనీసం మూడు వారాల వేతనాన్ని సర్వీస్ బెనిఫిట్స్‌గా కోరుతూ ఇటు డొమెస్టిక్ వర్కర్, సదరు ప్రయోజనాన్ని ఇవ్వనున్నట్టు అటు యజమాని ఇద్దరూ కూడా ఎంప్లాయ్‌మెంట్ అగ్రిమెంట్‌లో రాసుకోవాలి.

సర్వీస్ బెనిఫిట్స్‌కు సంబంధించి మీ హక్కులు

+ ఒకవేళ మీరు ఒకే యజమాని దగ్గర ఏడాదికి మించి పని చేసుంటే ఆ యాజమాని దగ్గర్నుంచి సర్వీస్ బెనిఫిట్స్ పొందే హక్కు మీకుంటుంది.
+ ఏడాదికి మూడు వారాల వేతనానికి తగ్గకుండా సర్వీస్ బెనిఫిట్స్‌ను మీరు పొందవచ్చు. మీరు పనిచేసినన్నేళ్లు ఇలా ఏ ఏటికాఏడు  మూడు వారాల వేతనాన్ని లెక్కకట్టి.. మీ బాండ్ ముగిసిన తర్వాత తీసుకోవాలి.

# మీకు జరిగిన ప్రమాదాలకు నష్టపరిహారాన్ని సూచించే చట్టం



**THE LAW**

2017 'లా' నంబరు 21, సెక్షన్ 19 ప్రకారం

+ పని ప్రదేశంలో డొమెస్టిక్ వర్కర్ ఏదైనా ప్రమాదానికి గుర్తైతే పైన సూచించిన కార్మిక చట్టం ప్రకారం అతనికి లేదా ఆమెకు  నష్టపరిహారాన్ని చెల్లించాలి.

మీకున్న హక్కులు

+ ఒకవేళ పనిచేస్తున్న ప్రదేశంలో మీరు ప్రమాదానికి గుర్తైతే ఆ గాయాలకు నష్టపరిహారాన్ని తీసుకునే హక్కు మీకు ఉన్నది.

మీ హక్కులేంటో తెలుసుకోండి

# డొమెస్టిక్ వర్కర్స్ చట్టం కింద మీకు వర్తించే సాధారణ హక్కులు

# ఉపాధి ఒప్పందాన్ని సూచించే చట్టం



**THE LAW**

2017 'లా' నంబరు 15, సెక్షన్ 3 ప్రకారం

+ లేబర్ కాంట్రాక్ట్‌ను అనుసరించే డొమెస్టిక్ వర్కర్ నియమాకం జరగాలి. అంతేకాదు ఆ పత్రాన్ని సంబంధిత శాఖా అధికారుల పర్యవేక్షణలోనే తయారుచేసి, వారి ధృవీకరణనూ  పొందాలి. సదరు ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్‌ను మూడు కాపీలుగా తయారు చేయించాలి.
+ ఒక కాపీ డొమెస్టిక్ వర్కర్ దగ్గర, ఇంకో కాపీ యజమాని దగ్గర , మూడో కాపీని డిపార్ట్‌మెంట్‌కి సమర్పించాలి. అంతేకాదు ఈ ఎంప్లాయ్‌మెంట్ అగ్రిమెంట్‌ను అరబ్బు భాషలోనే రాయాలి. మాతృ భాషలో తర్జుమా చేసుకున్న కాపీని దానికి జతపర్చాలి.
+ పనికి సంబంధించి యజమాని, డొమెస్టిక్ వర్కర్ మధ్య నియమనిబంధనలనూ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌లో పొందుపర్చాలి.
+ ఆ అగ్రిమెంట్‌లో ఉండాల్సిన మరి కొన్ని విరాలు ఈ కింద ఉన్నాయి గమనించగలరు..

1. యజమాని పేరు, అతని జాతీయత, నివాస స్థలం.
2. డొమెస్టిక్ వర్కర్ పేరు, అతని జాతీయత, నివాస స్థలం.
3. ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ ముగిసే తేదీ.
4. డొమెస్టిక్ వర్కర్‌కు అప్పగించిన పని తీరు, వివరాలు.
5. పని మొదలు పెట్టిన తేదీ, ప్రొబెషనరీ పీరియడ్.
6. ఎంప్లాయ్‌మెంట్ అగ్రీమెంట్ కాల వ్యవధి, తిరిగి పొడిగించుకునేందుకు పెట్టిన నియమనిబంధనలు, కాంట్రాక్ట్ ముగిసే తేదీ.
7. ఒప్పుకున్న వేతనం, ఆ వేతనాన్ని చెల్లించే తేదీ, విధానం.
8. చట్టంలో ప్రత్యేకంగా చెప్పిన ఇతర వివరాలు, సౌకర్యాలు మీకున్న హక్కులు.

+ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ చట్టం సూచించే నియమనిబంధనల అనుసారమే ఏ యజమాని అయినా డొమెస్టిక్ వర్కర్‌ను నియమించుకోవాలి. ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ లేనిదే ఎవరికీ ఎవరినీ నియమించుకనే హక్కు, అధికారం లేదు.
+ మీరు సంతకం చేసిన ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ కాపీని అడిగి తీసుకునే హక్కు మీకుంది. ఆ కాంట్రాక్ట్ తప్పనిసరిగా అరబ్, ఇంగ్లిష్ భాషల్లోనే ఉండాలి.

# మీ కాంట్రాక్ట్ ముగింపు ప్రక్రియను సూచించే చట్టం

**THE LAW**

2020 ‘లా’ నంబర్ 18, ఆర్టికల్ 1 ప్రకారం ప్రొబేషన్ కాలపరిమితి ముగిసేముందు తెలుసుకోవాల్సిన అంశాలు

+ ప్రొబేషన్ పీరియడ్‌లో ఉన్న డొమెస్టిక్ వర్కర్ ఆ ఉద్యోగం మారాలి అనుకుంటే గనుక యజమానికి విధిగా నెలరోజుల ముందస్తు నోటీసు ఇచ్చి ఆ నెల రోజులూ పని చేయాలి. ఈ నోటీసును మినిస్ట్రీ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డెవలప్‌మెంట్, లేబర్ అండ్ సోషల్ అఫైర్స్ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా అందించాల్సి ఉంటుంది. అంతేకాదు అవసరమైతే ఆ ఉద్యోగి కొత్త యజమాని ఉద్యోగ నియామక ప్రక్రియ రుసుము, విమాన టికెట్ మొదలైన వాటిలో కొంత భాగం ప్రస్తుత యజమానికి చెల్లించాల్సి కూడా ఉంటుంది. ఆ డబ్బు ఉద్యోగి రెండునెలల మూల వేతనానికి సమానంగా ఉండాలి.
+ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ కాదనుకొని డొమెస్టిక్ వర్కర్ ఖతార్ వదిలి వెళ్లాలనుకుంటే అతను లేదా ఆమె అఈఓ అ’ ద్వారా యజమానికి నోటీసు అందించాలి. ఆ నోటీస్ పీరియడ్‌లోనే ఆ డొమెస్టిక్ వర్కర్ పనిచేయాల్సి ఉంటుంది. ఆ నోటీస్ కాలం రెండు నెలలకు మించకూడదు.

ప్రొబేషన్ పీరియడ్ ముగింపు తర్వాత ప్రక్రియను సూచించు చట్టం
2020 ‘లా’ నంబర్ 18, సెక్షన్ 1 ప్రకారం

+ ఒకవేళ డొమెస్టిక్ వర్కర్ తన ప్రొబేషనరీ కాలం పూర్తయిన తర్వాత వేరే ఉద్యోగానికి మారాలనుకుంటే ఈ కింద సూచించిన విధంగా తన యజమానికి అతను లేదా ఆమె నోటీసును అందించాల్సి ఉంటుంది.
  - మొదటి రెండేళ్ల ఉద్యోగ కాలంలో అయితే గనుక నెల రోజుల నోటీస్ పీరియడ్ సరిపోతుంది.
  - రెండేళ్ల తర్వాత అయితే రెండు నెలల ముందు నోటీస్ ఇవ్వాల్సి ఉంటుంది.
+ అఈఓ అ’ ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారే నోటీస్‌ను అందజేయాలి.

+ నోటీసు పీరియడ్‌లో డొమెస్టిక్ వర్కర్ విధిగా తన సేవలను అందించాల్సి ఉంటుంది. నోటీసు పీరియడ్‌లో పనిచేయకపోయినా పర్వాలేదు అని యజమానితో అతనికి లేదా ఆమెకు పరస్పర అంగీకారం, అమోదం కుదిరితే తప్ప.

+ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ పూర్తి కాకుండా మధ్యలోనే ఉద్యోగం వదిలేసి స్వదేశానికి వెళ్లాలనుకున్న డొమెస్టిక్ వర్కర్‌కూ పైన చెప్పిన నియమనిబంధనలే వర్తిస్తాయి.

కాంట్రాక్ట్ కాలపరిమితిలో డొమెస్టిక్ వర్కర్ హక్కులను సూచించు చట్టం
2017 'లా' నంబర్ 15, సెక్షన్ 17 ప్రకారం

ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ కాలపరిమితి కంటే ముందే తన పని మానేయాలనుకుంటే ఈ కింద పేర్కొన్న అంశాల్లో మాత్రమే అతని లేదా ఆమె సర్వీస్ బెనిఫిట్ హక్కులను పరిరక్షించవచ్చు.

1. చట్టం లేదా ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌లో సూచించిన ప్రకారం యజమాని తన వర్కర్స్ సౌకర్యాలు అందివ్వనప్పుడు..
2. యజమాని లేదా ఉద్యోగిని నియమించిన వ్యక్తి కాంట్రాక్ట్ ముగింపు దశలో ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి వర్కర్‌ను మోసం చేసినట్టయితే..
3. యజమాని కానీ అతని కుటుంబ సభ్యులెవరైనా కానీ డొమెస్టిక్ వర్కర్‌ను ఇబ్బంది పెట్టిన, శారీరకంగా గాయపరిచిన సందర్భాల్లో
4. డొమెస్టిక్ వర్కర్ భద్రత ప్రమాదంలో పడి.. ఆ విషయాన్ని యజమాని గ్రహించీ పరిష్కరించని ఎడల..

మీకున్న హక్కులు

---

+ పైన పేర్కొన్న సందర్భాలు ఎదురైనప్పుడు ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ కాలపరిమితి పూర్తికాకపోయినా సరే చేస్తున్న ఉద్యోగాన్ని మార్చుకునే వీలు, లేదా స్వదేశానికి వెళ్లిపోయే హక్కు మీకుంటుంది.

+ చేస్తున్న ఉద్యోగం నుంచి మరో ఉద్యోగంలోకి మారాలనుకుంటే 'నో ఆబ్జెక్షన్' సర్టిఫికెట్ అవసరమూ ఉండదు. దీని గురించి మరిన్ని వివరాలను మినిస్ట్రీ ఆఫ్ అడ్మినిస్ట్రేట్ డెవలప్‌మెంట్, లేబర్ అండ్ సోషల్ అఫైర్స్ వెబ్‌సైట్‌లో పొందొచ్చు.

+ ఈ కింది సందర్భాలు ఎదురైన పక్షంలో ఏ సమయంలోనైనా మీ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకోవచ్చు. దీనికోసం ముందస్తు నోటీస్ ఇవ్వాల్సిన అవసరమూ లేదు.

    - ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌లో పొందుపరచిన సౌకర్యాలలో దేన్ని అందించలేకపోయినా మీకు ఆ కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకునే హక్కు ఉంది.
    - ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌లో పొందుపరచిన అంశాల పట్ల మీ నియామక ఏజెంట్ కానీ, మీ యజమాని కానీ మోసం చేసినట్లయితే వెంటనే మీ కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకునే హక్కు మీకుంది.
    - మీ యజమాని కానీ, అతని లేదా ఆమె కుటుంబ సభ్యులు కానీ మిమ్మల్ని శారీరకంగా గాయపరిచినా ఆ కాంట్రాక్ట్‌ను మీరు రద్దు చేసుకోవచ్చు.
    - మీరు పనిచేస్తున్న ప్రదేశంలో మీకు ప్రమాదం పొంచి ఉన్నా, మీ ఆరోగ్యానికి హానికరంగా ఉన్నా మీరు మీ కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకోవచ్చు.

+ పైన పేర్కొన్న పరిస్థితుల్లో  మీ సర్వీస్ బెనిఫిట్స్‌ను పొందే హక్కు మీకుంటుంది.

+ మీరు మీ ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్‌ను విధిగా  అఈజ అ'  నోటిఫికేషన్ సిస్టమ్ ద్వారానే రద్దు చేసుకోవాలి. ఈ ప్రక్రియకు సంబంధించిన మరిన్ని వివరాలను (మినిస్ట్రీ ఆఫ్ డెవలప్‌మెంట్, లేబర్ అండ్ సోషల్ అఫైర్స్ ) వెబ్‌సైట్‌లో చూడొచ్చు.

+ ఖఐఈ గడువు ముగియనున్న 90 రోజుల్లోనే డొమెస్టిక్ వర్కర్స్ చేస్తున్న ఉద్యోగం నుంచి మరో ఉద్యోగానికి మారొచ్చు. ఒకవేళ  డొమెస్టిక్ వర్కర్ నియంత్రణలో లేని కారణాల వల్ల ఖఐఈ గడువు ముగిస్తే మాత్రం ఆ అవకాశం ఉండదు.

+ మీ యజమానికీ మీతో కాంట్రాక్ట్‌ను రద్దు చేసుకునే వెసులుబాటు ఉందన్న విషయం మరవొద్దు.

# మీ గుర్తింపు పత్రాలకు సంబంధించిన చట్టం



## THE LAW

2015 'లా' నంబరు 21, సెక్షన్ 8 ప్రకారం

+ వర్క్ పర్మిట్ ప్రక్రియ లేదా రెన్యువల్ పూర్తయిన వెంటనే ప్రవాస కార్మికుడి గుర్తింపు పత్రాలైన పాస్‌పోర్ట్ లేదా ప్రయాణానికి సంబంధించిన పత్రాలను ప్రవాస కార్మికుడికి ఇచ్చేయాలి. యజమానినే జాగ్రత్త చేయమని ప్రవాస కార్మికుడు కోరితే తప్ప వాటిని యజమాని తన దగ్గర పెట్టుకునే వీల్లేదు.

మీకున్న హక్కులు

+ వసతి ఏర్పాటుకు అనుమతి లేదా పాస్‌పోర్ట్ రెన్యువల్ అవసరమప్పుడు తప్ప మిగిలిన సమయాల్లో మీ పాస్‌పోర్ట్, ప్రయాణ పత్రాల వంటి ఏ ఇతర డాక్యుమెంట్స్‌నైనా మీ దగ్గరే ఉంచుకునే హక్కు మీకు ఉంది.

* ఏ యజమాని అయినా బలవంతంగా తన వర్కర్ పాస్‌పోర్ట్, ప్రయాణానికి సంబంధించిన పత్రాలను తన దగ్గరే పెట్టుకున్నట్లయితే చట్టోల్లంఘన కింద అతను శిక్షార్హుడవుతాడు. ఇందుకు గాను గరిష్టంగా 25,000 ఖతార్ రియాల్స్‌ను జరిమానా విధిస్తారు.

# ఖతార్ దేశపు ‘ నిష్క్రమణ’ చట్టం



## THE LAW

2019 మినిస్ట్రీ ఆఫ్ ఇంటీరియర్ డెసిషన్ నంబర్ 95, ఆర్టికల్ 2 ప్రకారం

+ కొన్నాళ్ల కోసం గానీ , లేదా ఎంప్లాయ్‌మెంట్ కాంట్రాక్ట్ గడువు ముగియకముందైనా సరే డొమెస్టిక్ వర్కర్ స్వదేశానికి వెళ్లాలనుకుంటే వెళ్లొచ్చు. ఆ హక్కు అతనికి లేదా ఆమెకు ఉంటుంది. అయితే ఆ విషయాన్ని కనీసం 72 గంటల ముందు తన యజమానికి చెప్పాల్సి ఉంటుంది.

మీకున్న హక్కులు

+ మీరు స్వదేశానికి వెళ్లాలనుకుంటున్నట్లు కనీసం 72 గంటల ముందు మీ యజమానితో చెప్పినట్లయితే ఖతార్‌ను వదిలి వెళ్లేందుకు ముందస్తు అనుమతి అవసరం ఉండదు. అక్కర్లేదు కూడా. అయితే 72 గంటల ముందు మీ యజమానికి కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది .. నోటి మాట ద్వారా అయినా లేదా రాతపూర్వకంగానైనా!

మీ హక్కులేంటో తెలుసుకోండి

# శారీరక, మానసిక హింస నుంచి విముక్తిపొందే హక్కు

# శారీరక, మానసిక హింస నుంచి విముక్తినిచ్చే చట్టం

**THE LAW**

2017 'లా' నంబర్ 15, సెక్షన్ 7 ప్రకారం
**ఈ కింద విషయాల్లో యజమాని బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది...**

+ డొమెస్టిక్ వర్కర్‌ను కించపర్చకుండా మర్యాద చూపాలి. అతడు లేదా ఆమె ఆత్మగౌరవాన్ని కాపాడాలి.
+ డొమెస్టిక్ వర్కర్ ఆరోగ్యం పాడేయ్యేంతగా శ్రమకు గురిచేసి అతను లేదా ఆమె ప్రాణాలను పణంగా పెట్టరాదు. శారీరక, మానసిక హింసకు లోనుచేయకూడదు.

మీకున్న హక్కులు

+ యజమాని, అతని కుటుంబ సభ్యులందరి చేతా గౌరవమర్యాదలు పొందే హక్కు మీకుంది. మీ ఆత్మగౌరవాన్ని, మీ ఆత్మాభిమానాన్ని కాపాడుకునే హక్కు మీకుంది.

# నిర్బంధం, హింస నుంచి విముక్తి పొందే హక్కును సూచించే చట్టం

## THE LAW

ఖతార్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 36 ప్రకారం
**ఈ కింది అంశాల పట్ల యజమాని బాధ్యత వహించాల్సి ఉంటుంది..**

+ చట్టంలోని నిబంధనలను అనుసరించి ప్రతి యజమాని తన వర్కర్‌కు వ్యక్తిగత స్వేచ్ఛను ఇవ్వాలి. తన వర్కర్‌ను అదుపులోకి తీసుకోవడం, నిర్బంధించడం, అతను లేదా ఆమె ఉంటున్న ప్రదేశాన్ని తనిఖీ చేయడం, మొబైల్ ఫోన్‌కు పరిమితులు విధించడం వంటివి చేయకూడదు. అంతేకాదు తన వర్కర్‌ను హింసించడం, అవమానపరచడం చట్టరీత్యా నేరం. అందుకు బాధ్యులైన వారు శిక్షార్హులవుతారు.

మీ హక్కులు ( నిర్బంధం, హింసను నిలువరించేందుకు మీకున్న హక్కు)

+ మిమ్మల్ని బలవంతంగా తన ఇంటికే పరిమితం చేసే హక్కు మీ యజమానికి లేదు.
+ మీ యజమాని మీకు తిండి పెట్టకుండా, ఒక గదికే పరిమితం చేసి, మీ మీద శారీరక, లైంగిక హింసకు ఒడిగట్టడం నేరం. మీ పట్ల ఎలాంటి అమానవీయ చర్యకు పాల్పడ్డానికీ, హాని తలపెట్టడానికీ వీల్లేదు.

మీ హక్కులేంటో తెలుసుకోండి

# డొమెస్టిక్ వర్కర్స్ చట్టాన్ని అనుసరించి మీకున్న బాధ్యతలు

# బాధ్యతలను సూచించు చట్టం



## THE LAW

2017 'లా' నంబరు 15, సెక్షన్ 11 ప్రకారం

ప్రతి డొమెస్టిక్ వర్కర్ కట్టుబడి ఉండాల్సిన అంశాలు...

+ ఖతార్ చట్టాన్ని, సంస్కృతి, సంప్రదాయాలను, మతపరమైన, నైతికపరమైన విలువలను గౌరవించాలి.
+ కాంట్రాక్ట్‌లో ఒప్పుకున్న పనిని సక్రమంగా నిర్వర్తించాలి. ఒకవేళ అవసరమై అదనపు పనిని నిజాయితీగా కోరితే చేయాలి.
+ యజమాని, అతని కుటుంబ సభ్యుల గురించి, వాళ్ల డబ్బుదస్కం, ఆస్తిపాస్తులు వివరాలను గోప్యంగా ఉంచాలి. వాళ్లింటికి వచ్చే చుట్టాలు, స్నేహితుల గురించి బయటపెట్టరాదు. వాళ్ల ప్రయోజనాలకు ఎటువంటి హాని తలపెట్టకూడదు.
+ యజమాని, అతని కుటుంబ సభ్యుల సూచనల మేరకు నడుచుకోవాలి. యజమాని, అతని కుటుంబ సభ్యులు ఎంప్లాయ్‌మెంట్ అగ్రిమెంట్‌ను ఉల్లంఘించి నడుచుకున్నప్పుడు లేదా అక్కడ మీరు గానీ మీ డబ్బు గానీ లేదా ఇతరులు గానీ వాళ్ల సొమ్ము కానీ ప్రమాదంలో పడ్డప్పుడు తప్ప మీ సత్ప్రవర్తనను వీడకూడదు.
+ ఏ పని కోసం అప్పగించిన వస్తువులను ఆ పనికోసమే ఉపయోగించాలి. ఆ ఇంట్లో మీ కాంట్రాక్ట్ గడువైపోయాక ఆ వస్తువులను తిరిగి వారికి అప్పగించాలి.
+ డబ్బు తీసుకొని లేదా ఉచితంగానైనా యజమాని ఇంటిని కాదని ఇతరులకు సేవలు అందించకూడదు. అలా చేయడం ఖతార్ దేశపు నియమ నిబంధనలకు వ్యతిరేకం. చట్టాన్ని ఉల్లంఘించడం కిందకూ వస్తుంది.
+ మీ యజమాని, అతని కుటుంబ సభ్యుల పట్ల మర్యాదగా నడుచుకోవాలి. ఆ కుటుంబంలోని పిల్లలు, పెద్దల పట్ల జాగ్రత్తగా మసలుకోవాలి.

ఒకవేళ మీ యజమాని మీ ఏ ఒక్క హక్కును హరించినా అతని మీద మీరు లేబర్ రిలేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డెవలప్‌మెంట్, లేబర్ అండ్ సోషల్ ఆఫైర్స్‌కు ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫిర్యాదుల కోసం  సంబంధిత మంత్రిత్వశాఖ 24 గంటల హాట్‌లైన్ సర్వీస్‌ను అందుబాటులో ఉంచింది. దానికి చెందిన **40280661** మరియు **16008** నంబర్లలో మీ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చు. మీ ఫిర్యాదులను ఎస్సెమ్మెస్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. 5 నొక్కి.. తర్వాత  ఖఐఈ నంబరు లేదా మీ వీసా నంబరు ఎంటర్ చేసి **92727**కు మీ ఫిర్యాదులను ఎస్సెమ్మెస్ చేయవచ్చు. ఈ కింది మెయిల్ ఐడీకీ మీ ఫిర్యాదులను పంపొచ్చు.
జీnజౌ౯చఛీ ట్చ.జౌ౦.ఔ్చ

ప్రైవేటన్నిటితోపాటు వర్కర్ల ఫిర్యాదుల కోసం మినిస్ట్రీకి చెందిన ఎలక్ట్రానిక్ యూనిఫైడ్ ప్లాట్‌ఫామ్ కూడా అందుబాటులో ఉంటుంది.

ఈ పుస్తకం మైగ్రెంట్స్ రైట్స్ డాట్ ఓ.ఆర్‌జి, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సమన్వయ,సహాయసహకారాలతో రూపుదిద్దుకుంది.